మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## జిల్లా బ్రాహ్మణ సమాజం-సేవ సంస్థ క్యాలెండర్ ఆవిష్కరణ

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 1, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణ శివారులోని ఫంక్షన్‌లో జిల్లా బ్రాహ్మణ సంఘం క్యాలెండర్‌ను ఆదివారం నాడు రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ ఆవిష్కరించారు. జనవరి 31 నుంచి 3 ఫిబ్రవరి వరకు సాముహిక ఉపనయనాల కరపత్రాలను సైతం ఆయన ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 31వ తేదీనా ప్రారంభం కానున్న సాముహిక ఉపనాయాలు అత్యంత వైభవంగా నీరాడామనంగా, నిర్విఘ్నంగా, నిరాటకంగా జరగాలని ఆయన కోరారు. జనవరి 31వ తేదీన జరిగే సాముహిక ఉపనాయాలను రాష్ట్ర మంత్రి వర్యులు, ఎంపీలు కూడా ఇందులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. తెలంగాణ సిఎం దేశానికి ఆదర్శం, గొప్ప సంక్షేమం, అభివృద్ధి, మతసామరస్యానికి ప్రతీకగా ఈ రాష్ట్రాన్ని దేశం ఆదర్శంగా తీసుకునే విధంగా తీర్చిదిద్దుతున్నారు. కార్యక్రమంలో ఎటువంటి సహకారం కైనా సంపూర్ణ సహాయ సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా బ్రాహ్మణ సమాజం నేతుల, మహిళలు పాల్గొన్నారు.

## పొగతో ఊపిరాడక మృతి చెందిన కూలీ

### -అస్వస్థకు గురైన మరో కూలీ

**ఝరాసంగం, జనవరి 1, ప్రభాతవార్త:** చెరుకు పంట ఎచేస్తూ ఓ కూలి మృతి చెందగా మరో కూలీ అస్వస్థతకు గురైన సంఘటన ఆదివారం సాయంత్రం మండలంలోని మాచ్‌నూర్ గ్రామంలో జరిగింది. ఎస్ఐ రాజేందర్‌రెడ్డి కథనం ప్రకారం... మాచ్‌నూర్ గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటేశం చెరుకు పంటలోని వాడెను తగులబెట్టే పనికి జహీరాబాద్ మండలంలోని అల్గోల్ గ్రామానికి చెందిన చాకలి యాదుల్(48), బేగరిబేతల్‌లు చేరుకుని పనులు చేపడుతున్నారు. చెరుకు వాడెను కాలుస్తుండగా పొగ దట్టంగా అలుముకుంది. పొగలో ఇరుక్కుపోయిన యాదుల్ ఊపిరాడక అక్కడికి అక్కడే మృత్యు వాత పడగా బేతల్ కొన ఊపిరితో బయటపడ్డారన్నారు. బేతల్‌ను చికిత్స నిమిత్తం సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన యాదుల్‌కు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య జగదేశి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేందర్‌రెడ్డి వివరించారు.



ప్రశాంత్ జీవన్‌పాటిల్ దంపతులకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు

**కొమురవెల్లి, జనవరి 1, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామిని ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి వారి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ దంపతులు స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం కలెక్టర్‌కు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో జిల్లా అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నివాలని కలెక్టర్ అకాంక్షించారు. అయన వెంట అలయ ఈవో బాలాజీ, పాలక మండలి చైర్మన్ గీస బిక్షపతి, ఏఈఓ అంజయ్య, ధర్మకర్తలు సిద్ది లింగం, బుచ్చిరెడ్డి, సూపరింటెండెంట్ నీల శేఖర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## నేడు వైకుంఠ ఏకాదశి

**పాపన్నపేట, జనవరి 1, ప్రభాతవార్త:** హిందువులు పవిత్రంగా భావించే వైకుంఠ ఏకాదరి రానే వచ్చేసింది. ధనుర్మాస శుద్ధ ఏకాదనికి వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశిగా భక్తులు పూజలు చేస్తూ వస్తున్నారు. ఏడాదికి వచ్చే 24 ఏకాదశల్లో సూర్యుడు ఉత్తరాయణానికి మారేముందు వచ్చే ధనుర్మాస శుద్ధఏకాదశినే భక్తులు వైకుంఠ ఏకాదశిగా పూజలు చేస్తూ రావడం ఆచరంగా మారిందని చెప్పవచ్చు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన వైకుంఠ వాకిళ్ల తెరుచుకొని ఉంటాయని భక్తుల విశ్వాసం. వైష్ణవ ఆలయాల్లోగల ఉత్తర ద్వారం ద్వార భక్తులు స్వామి వారిని దర్శించుకుంటూ ఉంటారు. కోటి పుణ్యాలకుసాటే ఒక ముక్కోటి ఏకాదశని, ఉపవాస విధానాలతో పర్వదినాన్ని జరుపుకుని భగవండుడిని దర్శించుకుంటూ సకల శుభాలు కల్గుతాయని పురాణాలో ఘోషిస్తున్నాయి.

## ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన ఆలయాలు



ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన శ్రీవెంకటేశ్వర ఆలయం

**మెదక్ అర్బన్, జనవరి 1 ప్రభాతవార్త:** ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయాలు ముస్తాబవుతున్నాయి. ధనుర్మాసం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా ఆలయాల్లో స్వామి వారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం, కూచన్‌పల్లి ప్రాచీన వెకంటేశ్వర ఆలయం, తొటిట రామచంద్రాలయం, జక్కన్నపేట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాలలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం భక్తులు స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకునేందుకు ఆలయ కమిటీ ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఉదయం సుప్రభాత సేవ మొదలుకొని సాయంత్రం వరకకు వివిధ పూజా కార్యక్రమాలు అర్చనలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ పేర్కొంది. స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిలతో సహా పలువురు ప్రముఖులు నేడు స్వామి వారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకోనున్నట్లు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని ఉత్తర ద్వారం గుండా దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆయన కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## న్యూ ఇయర్ సంబరాలు

**సిద్దిపేట రూరల్/నంగునూరు/ చిన్నకోడూరు, జనవరి 1,ప్రభాతవార్త :** జిల్లాలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు అదివారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ప్రతి ఇంటి ముందు మహిళలు రంగు రంగుల ముగ్గులతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతం పలికారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలోని వేంకటేశ్వరాలయంశిర్డీసాయిబాబా, కోటిలింగాలు, శ్రీ మహరేణుక ఎల్లమ్మ, శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి, నాచారం లక్ష్మీనర్సింహస్వామి, అనంతసాగర్ సరస్వతి దేవాయాల్లో భక్తులు పెద్దఎత్తున్న పూజలు నిర్వహించారు. దీంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా బేకరీలు, మాంసం దుకాణాలు, బార్లు కిక్కిరిసిపోయాయి.

**నంగునూరులో...**

మండలంలో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నంగునూరు రామాలయం, కళ్యాణవేంకటేశ్వరాలయం, నల్లపోచమ్మ దేవాలయం, కోనాయపల్లి వేంకటేశ్వరాలయం, అభయాంజనేయస్వామి, ముంద్రాం షిర్డీసాయిబాబా, లక్ష్మీనర్సింహ్మస్వామి, అక్కెనపల్లి శివారు బుగ్గరాజేశ్వరస్వామి ఆలయం, ఖాత ప్రసిద్ద పురాతన శ్రీమహదేవ స్వామి ఆలయం, నర్మెట్ట రామాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పూజలు నిర్వహించారు. యువకులు, విద్యార్థులు విందులు, వినోదాల్లో మునిగితేలారు. నంగునూరు, గట్లమల్యాల, అక్కెనపల్లి, సిద్దన్నపేట, బద్దిపడగ, పాలమాకుల, రాంపూర్, మగ్దుంపూర్, నర్మెట్ట, రాజగోపాల్‌పేట, వెల్కటూర్, కోనాయపల్లి గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఒకరికొకరు శుభాకాంక్షలను తెలుపుకున్నారు.

**చిన్నకోడూరులో...**

చిన్నకోడూరు మండలంలో ఘనంగా నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. మండలంలోని అనంతసాగర్ సరస్వతి క్షేత్రానికి కొత్త సంవత్సరం రోజున భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేశారు.



కొమురవెల్లిలో మల్లికార్జున స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

# నేడు వైకుంఠ ద్వార దర్శనం

### ముస్తాబైన వేంకటేశ్వరాలయం.. మంత్రి చేతుల మీదుగా స్వామి వారికి బంగారు కిరీటం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట మోహినిపురా వేంకటేశ్వరాలయం ఈ నెల 2న నిర్వహించే వైకుంఠ ద్వార దర్శనానికి ముస్తాబైంది. వైకుంఠ ద్వారా దర్శనం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అలయ వర్గాలు తగు ఏర్పాట్లు చేశారు. ఏటా సుమారు లక్ష మందికి పైగా భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకుంటారు. ఈ యేడు భక్తులు పెద్దసంఖ్యలో వైకుంఠద్వార దర్శనం చేసుకుంటారని ఆలయ వర్గాలు ఆశిస్తున్నాయి. ఈ సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అందంగా అలంకరించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా పలు ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తుల కోసం బ్యారికేడ్లతో క్యూలైన్లను ఏర్పాటు చేశారు. శ్రీ వైష్ణవ సాంప్రదాయంలో పవిత్ర మాసంగా భావించే ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి వస్తుంది. లోక కళ్యాణార్థం వైకుంఠ నాథునితోపాటు ముక్కోటి దేవతలు భక్తులకు దర్శనమివ్వడానికి వస్తారని ఇతిహాసాలు చెబుతున్నాయి. ఈ ఒక్క రోజు మాత్రమే దేవాలయ ఉత్తర ద్వారం గుండా భక్తులు ఆలయంలోకి వెళ్లి స్వామిని దర్శించుకుంటారు. ఉత్తర వైకుంఠ ద్వార దర్శనము ఏర్పాట్లను ఆలయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఈ ద్వారం గుండా వెళ్లడం ద్వారా భక్తుల కోరికలు నెరవేరుతాయని నమ్మకం.



భక్తుల దేవుడి దర్శనం కోసం ఏర్పాటు చేసిన క్యూ లైన్లు

**మంత్రి చేతుల మీదుగా స్వామి వారికి బంగారు కిరీటం**

ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు స్వామివారికి బంగారు కిరీటాన్ని సమర్పించనున్నారు.

**ప్రత్యేక ఏర్పాట్లు**

వైకుంఠ ఏకాదశి రోజైన ఈ నెల 2 సోమవారం ఉదయం 4 గంటలకు అలివేలు మంగ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకిలో ఊరేగించి పల్లకి సేవ నిర్వహిస్తారు. దేవుని పల్లకి సేవ ఉత్సవ ద్వారం గుండా వెళ్లిన తర్వాత భక్తుల దర్శనానికి అనుమతిస్తారు. ఉదయం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు ద్వార దర్శనానికి అనుమతించనున్నారు. సోమవారం తెల్లవారుజామునే భక్తుల రాక మొదలవుతుంది. భక్తులకు శీఘ్ర దర్శనం కలగడానికి 5 క్యూలైన్‌లు ఏర్పాటు చేసి వలంటీర్లను ఏర్పాటుచేశారు. విఐపిలు, అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటుచేశారు. ఈయేడు పాస్‌లు ఇవ్వలేదు. ముందు జాగ్రత్త చర్యగా పోలీసు, మున్సిపల్, అగ్నిమాపక, వైద్య, విద్యుత్, అర్అండ్‌బి శాఖల సహాయ సహకారాలతో ఏర్పాట్లు చేశారు. కాగా ప్రతి భక్తుడు తప్పనిసరిగా మాస్క్ ధరించి రావాలి అలయ వర్గాలు వెల్లడించాయి.



పల్లకి సేవ నిర్వహిస్తున్న దృశ్యం

## భక్తులతో కిటకిటలాడిన మధనానంద శారదా క్షేత్రం

**తొగుట, జనవరి 1, ప్రభాతవార్త :** నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం తొగుట-రాంపూర్‌లోని శ్రీ మదనానంద శారదా క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. నూతన సంవత్సరం సందర్భంగా క్షేత్రంలో యేటా స్పటిక లింగేశ్వర స్వామికి అభిషేకాలు చేయడం అనవాయితీగా వస్తుంది. లోకకళ్యార్థం ఈ యేడు 1100 లీటర్ల చెరుకు రసంతో స్పటిక లింగేశ్వర స్వామికి అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి పెద్ద యెత్తున భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి అలయానికి వచ్చారు. స్పటిక లింగేశ్వర స్వామి అభిషేక కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిచారు. శ్రీకృష్ణానంద సరస్వతి స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. పార్వతి పరమేశ్వరస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారిని దర్శించుకోవడానికి పెద్దఎత్తున్న భక్తులు తరలివచ్చారు. భక్తులందరూ.. సత్వ గుణం అలవర్చుకోని సమాజంలో శాంతి సామరస్యం వెల్లి విరిసేలా నడుచుకోవాలని స్వామి వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం. దేవేందర్‌రెడ్డి అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్పటిక లింగేశ్వర స్వామి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అఖండ భజన, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## డిఎస్‌పి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

**సంగారెడ్డి టౌన్, జనవరి 1, ప్రభాతవార్త:** ఆంగ్ల నూతన సంవత్సరం (2023)ను డిఎస్‌పి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఘనంగా స్వాగతం పలికారు. సంగారెడ్డి పట్టణంలో 2022 సంవత్సరాన్ని వీడ్కోలు పలుకుతూ శనివారం రాత్రి 12 గంటల ప్రాంతంలో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ హ్యాపీ న్యూ ఇయర్‌ను స్వాగతం పలికారు. కొత్త సంవత్సరంలో అంతా ప్రశాంతంగా ఉండాలని వేడుకున్నట్లు, సంగారెడ్డి డివిజన్ పోలీసులకు, ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ సిఐ శ్రీధర్‌రెడ్డి, రూరల్ సిఐ శివలింగం, ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ పోలీసులు పాల్గొన్నారు.



ఆంగ్ల నూతన సంవత్సర కేక్‌ను కట్ చేస్తున్న డిఎస్‌పి రవీంద్రారెడ్డి



వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

### మంత్రి హరీష్‌రావుపై తప్పుడు ప్రచారం చేస్తున్న

## సోషల్‌మీడియాలో ట్రోల్‌చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి

**సిద్దిపేట రూరల్, జనవరి 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆర్థిక, అరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు వ్యక్తి గత ప్రతిష్టను దెబ్బతీసేలా తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్న యూ ట్యూబ్ చానల్, వాటిని సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్న వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అదివారం రంగధాంపల్లి శ్రీనివాస్‌గౌడ్ అధ్వర్యంలో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు రంగధాంపల్లి శ్రీనివాస్‌గౌడ్, వంగ తిరుమల్‌రెడ్డి, జువ్వన్న కనకరాజులు మాట్లాడుతూ ఇటీవల అయ్యప్ప స్వామి జననంపై వివాదాస్పద వ్యాఖ్యాలు చేసిన సదరు వ్యక్తిని మంత్రి హరీష్‌రావు మెచ్చుకుంటున్నట్లుగా ఎడిట్ చేసిన వార్తను 4 సైట్ న్యూస్ అనే యూ ట్యూబ్ ఛానెల్ ప్రజలను తప్పుదోవ పట్టించేటట్లుగా అసత్య,అబద్దపు ప్రచారాలను చేస్తుందని మండిపడ్డారు. నిరంతరం ప్రజా సేవ తన లక్ష్యంగా ముందుకు సాగే మచ్చలేని నాయకుడిపై వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్యపు ప్రచారాలు చేస్తే చూస్తూ ఉరుకోమని హెచ్చరించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు వార్తను ప్రసారం చేసిన 4 సైట్ న్యూస్‌పై అలాగే ఇట్టి అబద్దపు ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా వ్యాప్తి చేస్తున్న తొడుపునూరి వెంకటేశం అనే వ్యక్తిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మరో మారు ఇలాంటి దుశ్చర్చలకు పాల్పడకుండా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు నిమ్మ రజనీకాంత్‌రెడ్డి, తుపాకుల మురళి, దికొండ భాస్కర్, మహిపాల్‌గౌడ్, తెల్జీరు కమల్ యాదవ్, సంతోష్, బొట్టు రవి, ర్యాకం చందు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిపల్లి శివారులో చిరుత పులి సంచారం

**చిన్నకోడూరు, జనవరి 1, ప్రభాతవార్త:** మండలపరిధిలోని కస్తూరిపల్లి గ్రామ శివారులో చిరుత పులి సంచరిస్తుందన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు, సర్పంచ్ పద్మ స్వామి యాదవ్ అదివారం తెలిపారు. కస్తూరిపల్లి శివారు శంకరయ్య కుంటకు చెందిన ఎర్వ రాజు అనే రైతు తన మిరుప తోటలో చిరుతపులిని చూసి గ్రామ సర్పంచ్‌కు సమాచారం అందించారు. వెంటనే సర్పంచ్ అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు అటవీశాఖ అధికారి బుచయ్య తన సిబ్బందితో ఫీల్డ్ విజిట్ చేశారు. చిరుతపులి సంచరిస్తున్న విషయం నిజమేనని నిర్ధారించారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల

**పాపన్నపేట, జనవరి 1, ప్రభాతవార్త:** కోరి వచ్చిన భక్తుల కోరికలు తీర్చుతూ కొంగు బంగారు తల్లిగా విరాజిల్లుతున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు రోజు కావడంతో పాటు ఆంగ్ల నూతన సంవత్సరం తోడవడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు, ఒడిబియ్యం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ బాలాగౌడ్, ఇఓ సార శ్రీనివాస్ పాలక మండలి బాధ్యులు, ఆలయ సిబ్బందితో కలసి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులతో ఆలయ పూజారులు శంకర్ శర్మ, రాజశేఖర్ శర్మ, రాముశర్మ, నాగరాజుశర్మ, పార్థివశర్మ వేద మంత్రాలు వల్లిస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

పాపన్నపేట పోలీసు ఠాణా ఎస్ఐ విజయ్‌కుమార్ సిబ్బందితో ఆలయ పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.





పూజలు అందుకుంటున్న వనదుర్గా భవాని మాత, అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు



కేక్‌ను కట్ చేస్తున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

## ప్రజల సంతోషాలే మనకు వేడుకలు

### -ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**మెదక్ అర్బన్, జనవరి 1 ప్రభాతవార్త:** నిత్యం సవాళ్లతో కూడుకున్న పోలీసు వృత్తికి ఏ రోజుకు ఆరోజు కొత్తదనం ఉటుందని, ప్రజల సంతోషాలే మనకు వేడుకలు అవుతాయని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. ఆదివారం నూతన సంవత్సరాన్ని శుభాకాంక్షలు తెలుపడానికి వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందితో ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ ఒక ఏడాది కాలంలో మన జయాపజయాలను బేరీజు వేసుకుని మరింత ఉత్సాహంగా పని చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకుందామని అన్నారు. జిల్లా ప్రజలు ప్రోలీసు శాఖ పట్ల స్నేహ పూర్వకంగా ఉండడం ఎంతో సంతోషకరమని, ఈ బంధాన్ని పటిష్టపరచడంలో మనం నిరంతరం కృషి చేద్దామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో గత ఏడాది సాధించిన ఉత్తమ ఫలితాలకు సిబ్బంది చేసిన కృషి అద్వితీయమని, లోపాలను సరిదిద్దుకుంటూ ముందకు వెళదామని ఎస్పీ పిలుపునిచ్చారు. అంతకుముందు సిబ్బందితో కలిసి పోలీసు ప్రధాన కార్యాలయంలో, ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో ఎస్పీ రోహిణి ప్రియదర్శిని కేక్ కట్ చేసి సిబ్బందితో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, పాత్రికేయులకు, పోలీసు శాఖతో సమన్వయంగా పనిచేసే శాఖల అధికారులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ బాలస్వామి, మెదక్ డీఎస్పీ సైదులు, తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐ నాగేశ్వర్‌రావు, ఎస్‌బీ సీఐ గోపీనాథ్, ఆర్ఐ అచ్చుతరావు, జిల్లా సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులకు అన్యాయం..

### 124 సర్వేనంబర్ భూమిలో దళారుల చేతివాటం



ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధిత రైతులు

**బెజ్జంకి, జనవరి 1, ప్రభాతవార్త:** దళారుల చేతివాటంతో భూమిపైన వచ్చే నష్టపరిహారం పై ఆశలు పెట్టుకున్న అర్హులైన అసలు రైతులు అగమవుతున్నారు. మండల పరిధిలోని దాచారం గ్రామంలో 124 సర్వే నంబర్‌లో గల 360 ఎకరాల భూమిని రైతుల వద్ద నుంచి సేకరించగా మొత్తం భూ నిర్వాసితులు 165 మంది ఉండగా దశల వారిగా 20 మంది చొప్పున ప్రభుత్వం ఎకరానికి రూ.10 లక్షల నష్టపరిహారం చెక్కులను అందజేస్తుంది. ఇదే క్రమంలో కొంత మంది దళారులు భూమి ఉన్న రైతులను పక్కన పెట్టి అసలు ఏ మాత్రం భూమి లేని కొంత మంది వ్యక్తుల పేర్లను నమోదుచేసి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల తీరుపై రైతుల అసహనం**

124 సర్వేనంబర్‌లో ప్రభుత్వం సేకరించిన భూమి రైతుల వివరాలను తెలుపుతూ గ్రామపంచాయతీ వద్ద బహిరంగంగా ప్రకటించాల్సిన అధికారులు రైతుల పేర్లను బయటకు తెలుపకుండా నేరుగా నష్టపరిహారం చెక్కులను అందజేయడంపై రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గడిచిన పాలకుల హయాంలో మండలంలోని బుడిగే జంగాల కులాల వారికి ఇదే సర్వే నంబరులో సుమారుగా 45 ఎకరాల వరకు భూమిని కేటాయించగా ఇప్పుడు అధికారులు మాత్రం కేవలం 30 ఎకరాల భూమికే నష్టపరిహారం చెల్లించి మిగత 15 ఎకరాలకు మొండి చెయ్యి చూపించారని ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా భూమి కొలతలు చేపట్టే క్రమంలో సంబంధిత రెవెన్యూ అధికారులు రైతుల భూమి నంచి 0.2 గుంటల నుంచి 0.5 గుంటల వరకు కోత విధిస్తూ సుమారుగా 45 ఎకరాల మేర భూమిని మిగులు భూమిగా నమోదు చేసి మధ్యవర్తుల ప్రమేమంతో మిగులు భూమిని గ్రామేతర పలుకబడి ఉన్న కొంత మంది వ్యక్తుల పేరున నమోదు చేసి ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టేందుకు యత్నిస్తున్నారని దీంతో నిజమైన రైతులు భూమిని కోల్పోవడంతో పాటు నష్టపోవడం జరుగుతుందని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.

**తహసీల్దార్ కార్యాలయం చుట్టూ మధ్యవర్తుల ప్రదక్షణలు**

మండంలోని దాచారం గ్రామంలో గల 124 సర్వే నంబరులో సుమారుగా 800 ఎకరాల భూమిని ప్రభుత్వం పారిశ్రామికీకరణకు సేకరిస్తుందన్న వార్తల నుంచి మొదలు రైతులకంటే ఎక్కువగా మద్యవర్తులు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తూనే ఉన్నారు. అవగాహన లేని రైతులే లక్ష్యంగా వారికి సహకరిస్తామని చెబుతూ అధికారులతో ఒప్పందం కుదుర్చుకొని అమాయకులైన రైతుల భూమిలో కొంత మేర కాజేస్తూ వారి పేరుపై నమోదు చేసుకొని నష్టపరిహారం పొందుతున్నారని సమాచారం. ఇదిలా కొనసాగితే అర్హులైన లబ్దిదారులకు మిగిలేది శూన్యమేనని ఇప్పటికైనా సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి అర్హులైన వారికి నష్టపరిహారం అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

### అడిషనల్ డిసిపి క్యాంపు అఫీసులో

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

సిద్దిపేట రూరల్, జనవరి 1, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా అడిషనల్ డీసీపీ సందెపోగు మహేందర్ క్యాంపు అఫీసులో తన తల్లితో పాటు సిద్దిపేట డివిజన్ పోలీసు అధికారులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. సిద్దిపేట డివిజన్ పోలీసు అధికారులు డీసీపీ మహేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ చల్లా దేవరెడ్డి, టూ టౌన్ సీఐ రవికుమార్, వన్ టౌన్ సీఐ బిక్షపతి, త్రీ టౌన్ సీఐ భానుప్రకాష్, దుబ్బాక సీఐ కృష్ణ, సిద్దిపేట రూరల్ సీఐ జానకీరామ్‌రెడ్డి, టూ టౌన్ ఎస్ఐ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న పోలీసు అధికారులు



నూతన సంవత్సరం సందర్భంగా చార్మినార్ వద్ద కేక్ కట్‌చేసిన నగర సిపి సివి ఆనంద్, పోలీసు అధికారులు

# దివ్యాంగులకు చేయూత

మెహిదీపట్నం, జనవరి 1, ప్రభాతవార్త : వీరభద్ర స్వామి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అంబటి క్రాంతి సాగర్ ఆధ్వర్యంలో ఆది వారం గుడిమల్కాపూర్ జాఫర్‌గూడలోని దేవాల య ప్రాంగణంలో దివ్యాం గులకు వీల్‌చైర్లు, పేదల కు దుప్పట్లు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, స్టేషనరీ సామాగ్రి, అనాథాశ్రమానికి గీజర్‌లతో పాటు చేతికర్రలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బండ్లగూడ మున్సిపల్ డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ కార్పొరేటర్ దేవర కరుణాకర్, బీజేపీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ అమర్‌సింగ్, కాంగ్రెస్ పార్టీ కార్వాన్ ఇన్‌చార్జ్ ఉస్మాన్ బిన్ అల్‌హజ్‌రిలు హా జరై సామాగ్రిని అందజేసి మాట్లాడారు. దివ్యాంగులకు సేవాభావంతో వీరభద్రస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయూత నందించడం గొప్ప విషయమని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బోడి అశోక్ యాదవ్, అన్నూ యాదవ్, బండారి రాధిక, బల్‌వీర్‌సింగ్, పురుషోత్తం సింగ్, సంతోష్ సింగ్, కట్ల అశోక్, శ్రీదర్‌సాగర్, అంబటి శ్రీనివాస్, సందేశ్ యాదవ్‌లతో పాటు వీరభద్రస్వామి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు అరవింద్ యాదవ్, పన్నాలాల్, శ్రీనివాస్ చారి, మహేష్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి

కంటోన్మెంట్, జనవరి 1 ప్రభాతవార్త: మానసిక ప్రశాం తతకు దేవుళ్ల ను పూజిస్తే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని కంటో న్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. ఆదివారం 1వ వార్డు కడక్‌పురాలోని శ్రీ సిద్ధ దాత్రి ఆలయ ప్రాం గణంలో శశికుమార్ గురు స్వామి ఆధ్వర య్యంలో నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

# బంజారాహిల్స్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## అక్కడికక్కడే ఇద్దరు దుర్మరణం



హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త : నూతన సంవ త్సరం తొలి రోజు నగరంలో విషాదం చోటుచేసు కుంది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 3లో ఆదివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి పంజాగుట్ట వైపు వెళ్తున్న టీఎస్ 07 ఎక్స్ 5195 నంబరు గల కారు రాయల్ టిఫిన్ సెంటర్ వద్ద డివైడర్‌ను ఢీకొని అదుపు తప్పిం ది. ఈ క్రమంలో మరో రెండు కార్లను ఢీకొట్టింది. అదే సమయంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ, మరో వ్యక్తిని బలంగా ఢీకొనడంతో వారు గాల్లోకి ఎగిరి కిందపడి అక్కడికక్కడే మృతిచెందారు. మృతులను పోలీసులు గుర్తించారు. మృతురాలు మహిళ భీమవరంకు చెందిన ఈశ్వరిగా గుర్తించారు. మరో మృతుడు రావులపాలెంకు చెందిన శ్రీనివాస్‌గా గుర్తించారు. ఇంద్రనగర్‌లో నివాసం ఉం టున్న ఈశ్వరి.. ఇళ్లల్లో చిన్న పా టి పనులు చేసుకుంటూ ఉపాధి పొందు తోంది. తెల్లవారు జామున రాయల్ టిఫిన్స్ వద్ద కారు ఢీ కొట్టడంతో అక్కడిక క్కడే మృతి చెందారు. పోలీసులు ఘ టనా స్థలానికి చేరుకుని మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈశ్వరి, శ్రీనివాస్ రావుల మృత దేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పటించారు. ప్రమాదానికి కారణమైన వారిని అదుపులోకి తీసుకు న్నారు. నిందితు డు మద్యం తాగి వాహనం నడిపి నట్లు పోలీసులు గుర్తించారు. కాగా, ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయట పడిన నిందితులు ప్రణవ్, వర్ధన్‌రావు.. ఇద్దరు మణిపాల్ యూనివర్సిటీలో ఇంజ నీరింగ్ చదువుతున్నారు. ప్రణవ్ తండ్రి డెంటిస్ట్ అని, వర్ధన్ తండ్రిది చిన్న పాటి బిజినెస్ అని పోలీసులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# చుక్కేసి.. చిక్కారు

## మందుబాబులకు షాకిచ్చిన పోలీసులు
## పోలీసులు ఎంత హెచ్చరించినా మారని డ్రంకన్ డ్రైవర్లు

"వెల్లువెత్తిన మద్యం అమ్మకాలు.. కొత్త సంవత్సరంలో మందుబాబులు పండగ చేసుకున్నారు. నగరంలో రికార్డు స్థాయిలో లిక్కర్ అమ్మకాలు జరిగాయి. ప్రతి ఏడాది డిసెంబరు 31వ తేదీ రాత్రి మద్యం వెల్లువలా ప్రవహిస్తుంది. ఈసారి కూడా అందుకు మినహాయింపు కాదు. 2023 సంవత్సరానికి స్వాగతం చెప్పే క్రమంలో నగరంలో మందుబాబులో వైన్ షాపులకు, బార్లకు క్యూకట్టారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.215.74 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. అందులో ఒక్క హైదరాబాద్‌లో రూ.37.68 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. కొత్త సంవత్సరం సందర్భంగా డిసెంబరు 31వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం అమ్మకాలకు అనుమతి ఇచ్చారు. బార్లకు రాత్రి ఒంటిగంట వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చారు. ఈ క్రమంలో భారీగా మద్యం అమ్మకాలు జరిగాయి.

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త : చుక్కేసి బండి ఎక్కారో.. చుట్టేస్తామని హైదరాబాద్, సైబరా బాద్, రాచకొండ పోలీసులు ఎంత వారించినా డ్రంకన్ డ్రైవర్లు పెడచెవిన పెట్టారు. న్యూఇ యర్ పురస్కరించుకొని గ్రేటర్‌లో మద్యం విక్ర యాలు రికార్డు స్థాయిలో జరిగాయి. న్యూ ఇయర్ వేళ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కూడా అలాగే నమోదయ్యాయి. మద్యం తాగి వాహనాలు నడపొద్దని పోలీసులు ఎంతగా హెచ్చరించినా మనోళ్లు పెడచెవిన పెట్టారు. నగర పరిధిలో శనివారం అర్ధరాత్రి వరకు 3,146 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. అధికంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1,528 కేసులు నమోదయ్యా యి. అలాగే హైదరాబాద్‌లో 1,258, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 360 కేసులు నమోద య్యా యి. మోతాదుకు మించి మద్యం సేవించి వాహ నాలు నడిపే వాళ్ల పట్ల పోలీసులు కఠినంగా వ్యవహ రించారు. శ్వాస విశ్లేషణ పరీక్షలు నిర్వహించి మోతా దుకు మించి మద్యం సేవించినట్లు తేలగానే వెంటనే వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. మూడు కమిషనరేట్ల పరిధిలో పోలీసులు 265 బృందాలుగా ఏర్పడ్డారు. పలుచోట్ల తనికీలు నిర్వ హించి, ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్ర త్తలు తీసుకున్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, కూకట్‌పల్లి, ఎస్ఆర్‌నగర్, సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆయా పోలీస్‌స్టేషన్లలో పనిచేసి బది లీపై వెళ్లిన సిఐలను సైతం తనిఖీల కోసం పిలిపించారు. జూబ్లీహిల్స్‌లో కారు బీభత్సం లో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. బోయి న్‌పల్లి లో ఆర్టీసి బస్సు ఢీకొని భార్యభర్తలు ఇద్దరు మృతి చెందారు. రెండు మూడు ఘటనలు మినహా వేడు కలు ప్రశాంతంగానే ముగిశాయి. కాగా నూతన సం వత్సర వేడుకల సందర్భంగా ట్రాఫిక్ నిబంధ నలు ఉల్లంఘించిన వారికీ ట్రాఫిక్ పోలీసులు షాకిచ్చారు. డిసెంబరు 31న అర్ధరాత్రి మందు తాగి ట్రాఫిక్ పోలీసులకు చిక్కిన మందుబాబులకు మైండ్ బ్లాక్ అయ్యే న్యూస్ చెప్పారు. మొత్తం నగర వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 5,819 వాహన దారుల లైసెన్స్‌లు రద్దు చేసినట్లు ప్రకటించారు. మద్యం సేవించి వాహనం నడిపి పోలీసుల కు పట్టు బడ్డ వారి వాహనాల లైసెన్సులను రద్దు చేసినట్లు తెలిపారు.

# బల్కంపేట అమ్మవారిని దర్శించుకున్న మంత్రి

సంజీవరెడ్డి నగర్, జనవరి 1, ప్రభాతవార్త : నూతన ఆంగ్ల సంవత్సరాది సంద ర్భంగా మంత్రి తల సాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆది వారం బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యే క పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఆలయ పండితులు పూర్ణ కుంభం తో ఘనస్వాగతం పలికారు. ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదలు అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వ దించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ దేశ, రాష్ట్ర ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాన రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, ఈ సంవత్సరం కూడా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు పాడి పం టలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలన్నా రు. ప్రభుత్వం దశలవారిగి లక్షా ఇరవై వేల ఉద్యోగాల భర్తీ చేస్తుందని నిరుద్యోగ యువతకు నూతన సంవత్సర కానుకగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టింద న్నారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట మాజీ కార్పోరేటర్ నామన శేషుకు మారి, బల్కంపేట ఆలయ చైర్మన్ సాయిబాబాగౌడ్, ఈఓ ఎస్.అన్నపూర్ణ, బిఆర్‌ఎస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ తలసాని సాయికిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ఘన సత్కారం

నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురష్కరించుకుని ఆదివారం రాష్ట్రమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆయన నివాసం వద్ద బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం పాలకమండలి సభ్యులు కాసాని సహదేవ్‌గౌడ్, ముచ్చర్ల ఆంజనేయులు యాదవ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పుట్టాల శేఖర్, నారాయణ రాజు, బల్కంపేట ఆలయ సిబ్బంది భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్సు ఢీకొని భార్య, భర్తలు దుర్మరణం



రోడ్డుప్రమాదంలో దుర్మరణం చెందిన భార్య, భర్తలు (పాతచిత్రం)

కంటోన్మెంట్, జనవరి 1 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో భార్య, భర్తలు దుర్మరణం పాలైన సంఘటన బోయి న్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరి గింది. ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తెలిపి న వివరాల ప్రకారం నిర్మల్‌లోని బంగ ల్‌పేట్ ప్రాంతానికి చెందిన తులసీ దాస్ (65) రాజమణి (62) అనే ఇద్దరు భార్య, భర్తలు ఇద్దరు ఆదివారం ఉద యం బోయిన్‌పల్లి చౌరస్తాలో నడుచు కుంటూ రోడ్డు దాటుతుండగా జీడిమెట్ల డిపోకు చెందిన బస్ నెం ఏపి 29జెడ్ 2608 రూట్ నెంబర్ 263 సీ నెంబర్ గల బస్ సూరారం నుంచి బోయిన్‌పల్లి చౌరస్తా మీదుగా సికింద్రాబాద్ వైపు వెళ్తున్న బస్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందా రు. కాగా ఆర్టీసి బస్ డ్రైవర్ నరహరి నిర్లక్ష్యంతోనే భార్య, భర్తలు ఇద్దరు మృతి చెందా రని స్థానికులు తెలిపారు. కేసును ఇన్‌స్పెక్టర్ రవికుమా ర్ ఆధ్వర్యంలో ఎస్ఐ యుగంధర్ దర్యాప్తు చేస్తున్నారు.

# నుమాయిష్‌ను ప్రారంభించిన మంత్రులు



మంత్రులు టి.హారీష్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లను కలిసిన బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్

అఫ్జల్‌గంజ్, జన వరి 1 ప్రభాత వార్త: నాంపల్లి ఎగ్జి బిషన్ మైదానంలో ప్రారంభమైన నుమా యిష్ కార్య క్రమాన్ని ప్రారం భించిన మంత్రు లు, సొసైటి అధ్య క్షులు మంత్రులు టి. హారీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు మునుకుంట్ల ఆనంద్‌కు మార్‌గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా పూల బోకెను అందచేశారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జి.నందుకుమార్, మైనార్టీ అధ్యక్షులు అహ్మద్, మహమ్మద్‌సాత్ తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యలక్ష్మీ మందిరంలో పూజలు నిర్వహించిన గవర్నర్ తమిళిసై



చార్మినార్, జనవరి 1 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్. తమిళిసై సౌందర రాజన్ నూతన సంవత్సరంగా ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరాన్ని సందర్శించారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు మందిరం కమిటి ప్రతినిధులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారికి గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీ స్సులు పొందారు. హైదరాబాద్ పాతబస్తీకి గవర్నర్ విచ్చేసిన సందర్బంగా చార్మినార్ పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

# ముగిసిన పుస్తకాల పండుగ.. వేలాదిగా తరలివచ్చిన పుస్తక ప్రియులు





గాంధీ చరక ప్రదర్శన ప్రారంభిస్తున్న నేతలు, ముగింపు సభను ఉద్దేసించి ప్రసంగిస్తున్న విద్యాసాగర్

ధర్నాచౌక్, జనవరి 1, ప్రభాతవార్త: పదకొండు రోజుల పా టు పిల్లలు, పెద్దలు, రచయితలు, కవులు, ప్రజా ప్రతినిధులు, సామాజికవేత్తలతో ఎంతో సందడిగా కొనసాగిన 35వ హైదరాబాద్ నేషనల్ బుక్‌ఫెయిర్ ఆదివారంతో ముగిసింది. ఎన్టీఆర్ స్టేడియం (తెలంగాణ కళాభారతి)లో గతనెల 22 న ప్రారంభమయిన బుక్‌ఫెయిర్ రోజు రోజుకు పుస్తక ప్రియుల మనసును దోచుకుంది అనటానికి నిదర్శనం ప్రతిరోజూ బుక్‌ఫెయిర్‌కు గణనీయంగా పెరుగిన సందర్శకులే. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం పుస్తక ప్రదర్శనకు సందర్శకుల సంఖ్య బాగా పెరిగిందని నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

**గాంధీ చెరక ప్రదర్శన:** పుస్తక ప్రదర్శన చివరి రోజు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ చెరక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, బుక్‌ఫెయిర్ అధ్యక్షులు గౌరీశంకర్, సీపీఎం మాజీ ఎంఎల్‌ఏ జూలకంటి రంగారెడ్డి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, రామానందతీర్థ డైరెక్టర్ కిషోర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనమనేని సాంబశివరావు మాట్లాడుతూ బ్రిటీష్ వారిని పారద్రోలేందుకు గాంధీ చేసిన చెరక ఉద్యమం దేశ ఐక్యతను ఏకం చేసిందని గుర్తుచేశారు. నేడు దేశంలో ప్రజల మధ్య ఐక్యత లేకుండా విభజిస్తున్నారని, గాంధీని మర్చిపోయి, గాడ్సేను ప్రమోట్ చేస్తున్నారని అన్నారు. యువత పెడ దోవ పట్టకుండా ఉండాలంటే పుస్తకాలు చదవాలని, వాస్తవికమైన చరిత్రను అధ్యయనం చేయాలని సూచించారు.

**పుస్తకాలపైనే గూగుల్**

**ఆధారపడి ఉంది : మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్**

పుస్తకాల పైనే గూగుల్ సైతం ఆధారపడి ఉందని, పుస్తకాలు చదివితేనే గూగుల్ లో ఏదైనా అప్‌లోడ్ చేయగలమని మహా రాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ అన్నారు. ఆదివారం బుక్‌ఫె యిర్‌లోని అలిశెట్టి ప్రభాకర్ వేదికపై నిర్వహించిన బుక్‌ఫెయిర్ ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ జీవితం అశాశ్వతం అయినప్పటికీ అక్షరం మాత్రం నక్షత్రం లాగా ఎప్పటికీ నిలిచే ఉంటుందని, అటువంటి అక్షరాలను పొందుపరిచే పుస్తకాలకు ఎప్పటికీ విలువ ఉంటుందని తెలిపారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారని, దీనివల్ల వారికి సమాజం గురించి అవగాహన లేకుండా పోతోందని అన్నారు. సమాజంలో తోటి వారితో ఎలా మెలగాలో కూడా నేటి పిల్లలకు తెలియటం లేదని, తల్లి తండ్రులు పిల్లలను కేవలం ర్యాంకులకే పరిమితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు సమాజంపై అవగాహన కల్పించే విధంగా తెలంగాణ ప్రభుత్వం పలు అంశాలను పాఠ్య పుస్తకాలలో చేర్చే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. ఇటువంటి పుస్తక ప్రదర్శన వల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని, ఈ పుస్తక ప్రదర్శనలు తెలంగాణలోని ప్రతి జిల్లాలో ఏర్పాటుచేసే విధంగా నిర్వాహకులు ప్రయత్నిస్తే, ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జూలూరి గౌరీ శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ ముగింపు కార్యక్రమంలో పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ సామా భరత్, ప్రొఫెసర్ నాగేశ్వర్, తెలంగాణ బీసీ కమీషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, గ్రంథా లయ పరిషత్ ఛైర్మన్ అయాచితం శ్రీధర్, బుక్‌ఫెయిర్ ఉపాధ్య క్షులు కోయ చంద్రమోహన్, కోశాధికారి రాజేశ్వర్, మేనేజర్ ఆర్.వాసు తదితరులు పాల్గొన్నారు.

# పాతబస్తీ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణంలో బిఆర్ఎస్, ఎంఐఎంవి డ్రామాలు

## మాజీ మంత్రి మహ్మద్ షబ్బీర్ అలీ



చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రులు మహ్మద్ షబ్బీర్ అలీ, డాక్టర్.జి.చిన్నారెడ్డి

చార్మినార్, జనవరి 1 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో మెట్రోరైలు ప్రాజెక్టు నిర్మాణ విషయంలో రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎంఐఎం పార్టీలు కలిసి డ్రామాలు ఆడుతున్నాయని మాజీ మంత్రి మహ్మద్ షబీ బ్ర్ అలీ అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముజీబుల్లా ఆధ్వర్యంలో మూసాబౌలి ప్రాంతంలో ఏర్పాటు చేసిన చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ మంత్రి మహ్మద్ షబ్బీర్ అలీ ఆదివారం మాజీ మంత్రి డాక్టర్. జి.చిన్నారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బం గా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో ఎంఐఎం శాసన సభ్యులు పాతబస్తీలోని మెట్రో రైలు ప్రాజెక్టు విషయమై ఎనిమిది సార్లు అడగగా ముఖ్య మంత్రి ఎనిమిది సార్లు సమాధానం చెప్పారని, ఈ రెండు పార్టీలు కలిసి మెట్రోరైలు ప్రాజెక్టు నిర్మాణ విషయం లో డ్రామాలు ఆడుతున్నాయని తెలి పారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయాం లోనే రాష్ట్రం అన్ని రంగాలలోను అభివృద్ధి చెందిందని ఆయన తెలియజేశారు. పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయటానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీకి చెందిన సీనియర్ల నాయకుల సలహా లను తీసుకుని పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం యువ నాయకులు పాటు పడాలని ఆయన తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముజీబుల్లాను చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జిగా నియమిస్తున్నామని మాజీ మంత్రి మహ్మద్ షబ్బీర్ అలీ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్.జి.చిన్నారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉజ్మా షాకీరా, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంటెస్ట్ ఎంపి ఫిరోజ్ ఖాన్, హైదరా బాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సమీర్ వాలి యుల్లా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముజీ బుల్లా షరీఫ్, జి.కన్నయ్య లాల్, ముజాహిద్ హుస్సేన్, కె.ప్రభాకర్‌రెడ్డి, అస్లాం ఉల్లా షరీఫ్, రాజుయాదవ్, తిరుపతి చందూతో పాటు పలువురు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు చిక్కడపల్లి శ్రీవారి ఆలయం సిద్ధం : లక్ష మంది వచ్చే అవకాశం

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: కాగా ధనుర్మాసోత్సవాల్లో భాగంగా 2023 జనవరి 2న ముక్కోటి ఏకాదశి మహోత్స వాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వ్యవస్థాపక వంశీయుడు జి.శ్రీనాథ్‌గౌడ్, సహా య కమిషనర్ రామాంజనేయులు వివరించారు. 2న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి భక్తులకు వైకుం ఠ ద్వారదర్శనం ఉంటుందన్నారు. 2 నుంచి 6వరకు రాపత్తు ఉత్సవాలు, 6న రాత్రి ఏడు గంటలకు నమ్మాళ్వార్ పరమ పదోత్సవం ఉంటుందన్నారు. 11న ఉదయం ఐదున్నర గంటలకు కుడారై ఉత్సవం ఉంటుందని, 14న భోగి పండుగ సందర్భంగా రాత్రి ఏడు గంటలకు గోదా సమేత రంగనాథస్వామి వారి కల్యాణం ఉంటుందని, 15న మకర సంక్రమణ పర్వదినోత్సవం సందర్భంగా ఉత్తరాయ పుణ్యకాలం ఉంటుందన్నారు. 16న కనుమ పండుగ సందర్భంగా ఉదయం 11 గంటలకు గోదాఅమ్మవారి కరినోము ఉత్సవాలుంటాయని, భక్తులందరు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ స్వామివారిని దర్శించి, అమ్మవారిని సేవించి తీర్థప్రసాదాలను స్వీకరించాల న్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలన్నారు. వైకుంఠ ద్వారదర్శనం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయం అధికారులు వెల్లడించారు.

**భారీపోలీసు బందోబస్తు..** వైకుంఠ ద్వారదర్శనాన్ని పురస్కరిం చుకుని ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.సంజయ్‌కుమార్ వివరించారు.

# అనాథ పిల్లల హక్కుల కోసం పోరాటం చేస్తా : మంద కృష్ణ మాదిగ



కార్యక్రమంలో పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, పర్వతాలు తదితరులు

చార్మినార్, జనవరి 1 ప్రభాతవార్త : పాతబస్తీ దూద్‌బౌలి ఆశ్రిత్ హోంలోని బాలికలకు ఆదివారం దుప్పట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ అనాథ బాలికలకు అర్బన్ సర్టిఫికెట్లు ఇప్పించటానికి అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. అనాథ పిల్లల హక్కుల కోసం తన వ ంతు శాయ శక్తుల పాటు పడతానని ఆయన తెలియజేశారు. నూతన సంవత్సరం సందర్భంగా అశ్రిత్ హోం కోఆర్డినేటర్ పర్వతాలు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అనాథ పిల్లల హక్కుల పరిరక్షణ కమిటి అధ్యక్షులు వెంకటయ్య, ఉస్మానియా విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ శంకర్, అశ్రిత్ హోం ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోఆర్డినేటర్ పర్వతాలు, హోం సిబ్బంది పాల్గొన్నారు.

## పోటెత్తిన జనం





ఆదివారం కొత్త సంవత్సరంతో సికింద్రాబాద్ మహంకాళి ఆలయానికి పోటెత్తిన భక్తులు, నెహ్రూ జులాజికల్ పార్కులో కిక్కిరిసిన జనాలు

## తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు : మంత్రి తలసాని


శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి తలసాని కుటుంబ సభ్యులు

బేగంపేట జనవరి 1, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని,ఈ సంవత్సరం కూడా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు పాడి పంటలు, ఆయురా రోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి తలసాని శ్రీని వాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం నూతన సంవత్సరం సందర్భం గా మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా ఆలయం వద్ద ఆలయ పండితులు మంత్రి తలసాని కి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ పండితులు తీర్థ ప్రసాదాలు అందజేసి వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ,రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథం లో ముందుకు సాగుతుందని, అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వం దశల వారిగా లక్షా20వేల ఉద్యోగాల భర్తీ చేస్తుందని,నిరుద్యోగ యువతకు నూతన సంవత్సర కానుకగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టిందని,అన్నారు.మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్, కిరణ్మయి, ఈఓ మనోహర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

# వకుళాభరణంకు 'బహుజన బంధు' ప్రదానం

సైఫాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: సైఫాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తెలుగు అసోసి యేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా), తానా ఫౌండేషన్ తొలిసారిగా 'బహుజన బంధు' పురస్కారాన్ని ప్రకటించి తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌కు ఆదివారం ఉదయం రవీంద్రభారతిలో ప్రదానం చేసింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర సాంస్కృతిక శాఖ సారథి ఛైర్మన్ రసమయి బాలకిషన్ ప్రసంగిస్తూ తానా ఒకకొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిందన్నారు. సనాతనంగా వైవిధ్యమైన కళలను పోషించి ప్రదర్శిస్తున్నది బహుజన కళాకారులేనని చెప్పారు. ఇలాంటి మహోన్నతమైన కళారుపాలను ప్రదర్శింపజేసిన వారిని సముచితంగా సత్కరించుకోవడం గొప్పవిషయమన్నారు. డా.వకుళాభరణం లాంటి నిఖార్సైన ప్రతినిధికి బహుజన బంధు పురస్కారం అందజేయడం అమోదయోగ్యమన్నారు. సిఎం కెసిఆర్ కళాలను ప్రోత్సహిస్తున్న తీరు అమోఘమన్నారు. బహు జన బంధు పురస్కారాన్ని అందుకున్న వకుళాభరణం కృష్ణమోహన్ ప్రసంగిస్తూ తానా తనని అవార్డుతో ఘనంగా సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. తొలి నుంచి అంకితాభావంతో కృషి చేయ డం తప్ప ఏమి ఆశించలేదన్నారు. తన ప్రాణం ఉన్నంతవరకు బిసిల అభ్యున్నతి కోసం పోరాడతానని స్పష్టం చేశారు. పురస్కారాలు, పదవులు గౌరవప్రదరంగా రావడం నాజీవితంలో మధుర ఘట్టాలని, తానా సంస్థకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తానా అధ్యక్షుడు లావు అంజయ్యచౌదరి మాట్లాడుతూ కొత్త సంవత్సరం నుంచి కొత్త ప్రక్రియను చేపట్టడంఆనందంగా ఉందన్నారు. ఈ ఏడాది జులైలో అమెరికాలో జరిగే తానా మహ సభలలో కూడా బహుజన కళాకారులకు సముచితంగా గౌరవిస్తామన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో విశేషంగా కృషిచేసి పద్మశ్రీ పురస్కారాలు పొందిన ప్రముఖులు కిన్నెర మెట్ల మొగిలయ్య, చింతకింది మల్లేశం, ఆచార్య కోలకలూరి ఇనాక్, ఎడ్ల గోపాలరావు, డా.కూటికుప్పల సూర్యారావు, డా.సాయిబాబాగౌడ్, దళవాయి చలపతిరావులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కవి జొన్నవిత్తుల రామలిం గేశ్వర్‌రావు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, ప్రపంచ సాహిత్య వేదిక అధ్యక్షుడు డా.ప్రసాద్ తోటకూర, తారా ఆర్ట్స్ అకాడమి అధ్యక్షుడు సంకె రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


వకుళాభరణం కృష్ణమోహన్‌కు 'బహుజన బంధు' పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న ప్రముఖులు

### ఘనంగా భీమాకోరేగావ్ 205వ విజయోత్సవ దినం

సైఫాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: భీమాకోరేగావ్ 205వ విజయో త్సవ దినం వేడుకలు ఆదివారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట ఘనంగా జరిగాయి. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో భీమా కోరేగాం హీరోస్ శ్యామ్ మనోహర్ నాయకత్వంలో ఏర్పాటు చేసిన 21 ఫీట్ల విజయ స్థూపం ప్రాతీక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సమతా సైనిక్ దళ్ కవాతు గౌరవ వందనం కార్యక్రమం చేపట్టింది. అనంతరం టి పిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కో-ఆర్డినేటర్ ఎస్.వరుణ్‌కుమార్, బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ నేత జి.శంకర్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఇడి సర్వ య్య,కె.విన య్‌కుమార్, సైనిక్‌దళ్ ప్రతినిధులు డి.లక్ష్మయ్య, ఎం.వెంకస్వామి, యాదయ్య మూల భారత మహార్ సైనకుల పాత్ర గురించి వివరిం చారు. బ్రాహ్మణ పీష్వా రాజ్యాన్ని అంతమొందించి 205 సంవత్సరాలు గడిచిందని వారు గుర్తు చేశారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశస్వామివారిని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఆదివారం తెల్లవారుజామున వీవీఐపీ బ్రేక్‌దర్శన్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి దేవాలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, మాజీ చైర్మన్‌లు శంకర్‌ముదిరాజ్, శ్రీధర్‌చారి, బిఆర్‌ఎస్ నేతలు మారిశెట్టి నర్సింగరావు, ఆర్.వివేక్, సాయికుమార్, చంద్రశేఖర్ యాదవ్ తదితరులున్నారు. అనంతరం ఆలయం అధికారులు ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందించారు. తన నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకోవడం జరిగిందని అన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యేలా
### కార్యకర్తలు పనిచేయాలి : మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని సికింద్రా బాద్ పూర్వ లోకసభ సభ్యుడు ఎం.అంజన్‌కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. తిరిగి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కార్యర్తలు, నాయకులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నేతలు నూతన సంవత్సరాన్ని పురస్కరాన్ని పురస్కరించుకుని మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్, పూర్వ ఎమ్మెల్సీ రాములు నాయక్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాశం అనీల్‌యాదవ్, మేడి సురేశ్, సురేశ్‌యాదవ్, మొసిన్, భాస్కర్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలి : మాజీ ఎమ్మెల్యే మర్రి

బేగంపేట జనవరి 1, ప్రభాతవార్త : ఈ ఏడాది ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, రాష్ట్రంలోని వ్యవసాయ దారులు అందరూ సంతోషంగా ఉండాలని మాజీ ఎన్‌డిఎంఏ ఉపాధ్యక్షులు, సనత్‌నగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు మర్రి శశిధరరెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన సనత్‌నగర్ నియోజకవర్గం ప్రజలకు, రాష్ట్ర ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. నూతన సంవత్స రాన్ని పురస్కరించుకొని సనత్‌నగర్ నియోజకవర్గంతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెం దిన పలువురు ఆదివారం బేగంపేట మోతీలాల్ నెహ్రూనగర్ లోని మర్రిశశిధరరెడ్డి కార్యాలయానికి వచ్చి మర్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సనత్‌నగర్ నియోజకవర్గం బేగంపేట ప్రకాశం నగర్ కు చెందిన భాజపా నాయకులు షేక్ గౌస్ మర్రి శశిధరరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మర్రికి పుష్పగుచ్చం అందజేసిన గౌస్ ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం గౌస్ మాట్లాడుతూ తనకు మర్రి కుటుంబం ఎంతో ప్రాధాన్యం ఇచ్చిందని,తన జీవితాంతం వారి కుటుంబానికి రుణపడి ఉంటానన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా నియోజక వర్గంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన మర్రి అభిమానులు ఆయన్ను కలిసి అభినందనలు తెలియజేసారు.

## పాతబస్తీలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ

చార్మినార్, జనవరి 1 ప్రభాతవార్త : పాతనగరంలోని పలు ప్రాంతాలలో ఆదివారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. చార్మి నార్ నియోజకవర్గం సుల్తాన్‌షాహిలో జరిగిన కార్యక్రమంలో చార్మినార్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన ను పలువురు శాలువ కప్పి సన్మానిం చారు. ప్రజలు కలిసి మెలిసి ఐకమత్యంలో ఉత్సవాలను జరుపుకుంటున్నారని లోధీ వెల్లడించారు. సుల్తాన్‌షాహి వాల్మీకి సమాజం ప్రతినిధులు ధర్మేంధర్,బి.దాస్,సర్వరాజ్‌లు పాల్గొన్నారు.

## గొప్ప సాహితీ విశ్వంభరుడు శ్రీనివాసాచార్య

### రమణాచారి ప్రసంశ


గురుపథం చిత్రాన్ని అవిష్కరిస్తున్న డా.కె.వి.రమణాచారి, త్రంలో శ్రీనివాసాచార్య కూడా ఉన్నారు

సైఫాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: కవిత, పద్యం, వ్యాసం, నవల, నాటకం వంటి ప్రక్రియాల్లోనే కాకుండా పార్సి రుబాయిలనను తెలుగుశైలిలో మలిచిన తిరుమల శ్రీనివాసాచార్య తెలుగు సాహితీ విశ్వంభరుడని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా.కె.వి.రమణాచారి కొనియాడారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి సంస్థ నిర్వహణలో డా.తిరుమల శ్రీనివాసాచార్య 85వ జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం రవీంద్రభారతిలో రమణాచారి ప్రసంగించారు. ఈ సందర్భంగా నాగబాల సురేష్‌కుమార్ రూపొందిచిన శ్రీనివాసాచార్య జీవిత విశేషాలకు సంబంధించిన 'గురుపథం' లఘు చిత్రంను రమణాచారి అవిష్కరించగా తెరపై ప్రదర్శించారు. అనంతరం శ్రీనివాసాచార్యను రమణాచారి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర అధ్యయన శీలి, సాహితీలికుడు శ్రీనివాసాచార్యఅని కొనియాడారు. రసమయి అధినేత డా.ఎం.కె.రాము మాట్లాడుతూ మానవత్వం మూర్తిభవించిన శ్రీనివాసాచార్య ప్రవర్థమాన కవులు, రచయితలకు తమ సలహాలు ఇచ్చి ప్రోత్సహించే సౌజన్యశీలుడని ప్రసంసించారు. యువభారతి సాహితీ సాంస్కృతి సంస్థ వ్యవస్థాపకుడు వంగపల్లి విశ్వనాథం, యువభారతి శ్రీనివాసాచార్య చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కర్యాక్రమంలో డాక్టర్ చిన్న కేశవరెడ్డి, నాగబాల సురేష్‌కుమార్, నిర్మాత రాంఫణింద్రరావు, మురళీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న కార్పొరేటర్


అమ్మవారి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరం సందర్భంగా హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ ఆది వారం పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత డివిజన్‌లోని ప్రజలు సుఖ శాంతులతో ఆయూరా రోగ్యాలతో జీవించాలని, కరోనా మహమ్మారి అంతరించి పోవాలని ప్రార్థిస్తూ పలు దేవాలయా ల్లో పూ జలు నిర్వహించారు. అలాగే నారా యణగూడలోని అమ్మవారి దేవాల యం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే బాలరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఒక దివ్యాంగుడు చెత్త పేరుకుపోయిందని ఆమెకు ఫిర్యాదు చేస్తే ఈ రోజు ఆదివారం కావడంతో సోమవారం నాడు మున్సిపల్ సిబ్బందితో పరిశుభ్రం చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆమెతోపాటు సేవా కార్యక్రమాల్లో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## త్వరలో బిఆర్‌ఎస్‌లోకి బిజెపి మహిళామోర్చ రాష్ట్ర నాయకురాలు

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: బిజెపి మహిళామోర్చ రాష్ట్ర పూర్వ కార్యదర్శి, ఫిలింసెన్సార్‌బోర్డు సభ్యురాలు, గాంధీనగర్‌డివిజన్ సీనియర్ నాయకురాలు డాక్టర్ ఎం.విజయలక్ష్మి త్వరలో బిఆర్‌ఎస్‌లో చేరేందుకు రంగం సిద్దమైంది. గత కొంతకాలంగా డాక్టర్ విజయలక్ష్మి బిజెపిలో ఇనుమడలేక పార్టీలో దూరంగా ఉంటూ వస్తున్నారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో గాంధీనగర్ డివిజన్ నుంచి బిజెపి టికెట్ ఆశించి, టికెట్ రాకపోవడంతో నాటి నుంచి పార్టీకి దూరంగా ఉంటున్నారు. పార్టీలోచేరిన నాటి నుంచి రాజ్యసభ సభ్యుడు, స్థానిక మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ వస్తున్నారు. కాని కార్పొరేషన్ ఎన్నికల అనంతరం ఒక్కసారిగా సీన్‌మారిపోవడం టికెట్ ఆశించి నిరాశకు గురైన విజయలక్ష్మిని పార్టీ అధినాయకత్వం బుజ్జగించే కార్యక్రమాన్ని చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం, పార్టీలో చేరిన నాటి నుంచి నమ్మకంగా ఉన్న తనకు ఇక గుర్తింపు రాదని గ్రహించి బిఆర్‌ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. పేదల దంతవైద్యురాలిగా పేరును సంపాదించుకున్న డాక్టర్ విజయలక్ష్మి కరోనా సమయంలో వివిధ రకాలుగా సేవా కార్యక్రమాలను నిర్వహించి పేరును సంపాదించుకున్నారు. కాగా విజయలక్ష్మి బిఆర్‌ఎస్‌లో చేరడంపై ఆ పార్టీ నేతల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతుండగా, ఇందుకు మరింత బలం చేకూర్చే విధంగా చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం వీధిలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా బిఆర్‌ఎస్ నేతలతో పాటు ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఫోటోలతో ఆమె ఫోటోతో ఫ్లెక్సీలు ప్రత్యక్షమైనాయి.

**త్వరలోనే బిఆర్‌ఎస్‌లో చేరుతున్నా : డాక్టర్ విజయలక్ష్మి**

బిఆర్‌ఎస్‌లో చేరే విషయంపై డాక్టర్ విజయలక్ష్మిని సంప్రదించగా దృవీకరించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ సమక్షంలో రెండు, మూడు రోజుల్లో చేరబోతున్నట్లు ప్రకటించారు.

## 'ఎన్‌టిఆర్ దివ్యస్మృతికి నీరాజనం పేరుతో 'అభినయ కౌశల పారిజాతాలు'

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అభినయ గాంధర్వహేల-ఎన్‌టిఆర్-ఘంటసాల పేరుతో అభినయ, నృత్య, సంగీత మకరంద రస ప్రవాహం కార్యక్రమం 2023 జనవరి 2న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించబో తున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత, వ్యాఖ్యానబ్రహ్మ పిఎంకె.గాంధీ వివరించారు. ఈ సందర్భంగా 'ఎన్‌టిఆర్ దివ్యస్మృతికి నీరాజనం పేరుతో 'అభినయ కౌశల పారిజాతాలు' కార్యక్రమంలో నర్తకీమణులు ప్రొఫెసర్ జిఎం.శ్రీదేవి, నాట్యమయూరి పి.ఉషాకుమారి ప్రదర్శన నిర్వహిస్తారని, ఈ కార్యక్రమంలో కొండూరి పద్మావతి బృందం ఆధ్వర్యంలో దాదాపు 300 మందితో విష్ణుసహస్రనామ పారాయణాలు చేస్తారన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, విజన్ సంస్థ ప్రేరణతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర నీటిపారుదల కార్పొరేషన్ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి, ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి, రాష్ట్ర పోలీసుహౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త తదితరులు


నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం బిజెపి నగర కార్యాలయంలో హైదరాబాద్ సెంట్రల్ బిజెపి అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావుకు ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు బిజెపిఎం ప్రధాన కార్యదర్శి అశ్వంత్ తదితరులు

## ఉచిత మెడికల్ క్యాంపు


మెడికల్ చెకప్ చేయించుకుంటున్న ఇన్స్‌పెక్టర్ ముత్తుయాదవ్

సంజీవరెడ్డి నగర్, జనవరి 1, ప్రభాతవార్త : సయ్యద్ సిరాజు ద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెడికల్ క్యాంపును నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సనత్‌నగర్ ఇన్స్‌పెక్టర్ ముత్తు యాదవ్, డివిజన్ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి విచ్చేసి క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా సిరాజుద్దీన్ మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం సయ్యద్ ఇమాముద్దీన్ సాహెబ్ ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. డాక్టర్స్ మమత, మంజీత్‌ల సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్జా కలీల్ బేగ్, ఫాసిల్, రాజు, జామీర్‌బేగ్, వీరేష్, హరి పాల్గొన్నారు.

### ప్రజలు ఎల్లప్పుడు ఆనందంగా జీవించాలి
**డిప్యూటీ పద్మారావు గౌడ్**


డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసు అధికారులు

అడ్డగుట్ట, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్స రాన్ని పుర స్కరించుకొని ఆదివారం సికింద్రాబాద్ అసెంబ్లీ పరిధిలో ఉన్న వివిధ పోలీసుస్టేషన్ల ఇన్స్‌పెక్టర్లు, అధికారులు, కార్పొరేటర్లు, బిఆర్‌ఎస్ నాయకులు,కార్యకర్తలు పద్మారావు గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పద్మారావును కలిసిన వారిలో గోపాలపురం ఏసీపి నెమలి కంటి సుధీర్, ఆయా పోలీస్‌స్టేషన్ల సిఐలు ఆర్.ఎల్లప్ప, మధులత, తిమ్మప్ప,చిలుకలగూడ సిఐలు పాల్గొని పద్మారావు గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### ఉత్సవ విగ్రహాలను బహుకరించిన దాతలకు సన్మానం


యూసుఫ్‌గూడ పోచమ్మతల్లి దేవాలయానికి ఉత్సవ విగ్రహాలను బహుకరించిన దాతలను సన్మానిస్తున్న ఆలయ చైర్మన్ రమేష్ యాదవ్

యూసుఫ్‌గూడ, జనవరి 1 ప్రభాతవార్త : పోచమ్మతల్లి అమ్మవారి ఆలయంలో రూ.64వేల విలువగల పంచలోహ పోచమ్మతల్లి ఉత్సవ విగ్రహాలను దాతలు అందజేశారు. ఇందుకుగాను ఆదివారం ఉత్సవ విగ్రహాలను అందజేసిన రవికుమార్ కుంటుంసభ్యులు మీరా, కార్తిక్‌లు విగ్రహాలను ఆలయ చైర్మన్ వి.రమేష్ యాదవ్‌కు అందజేశారు. విగ్రహ దాతలను ఆలయ చైర్మన్ రమేష్ యాదవ్ ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బుచ్చారెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# టోర్నమెంట్‌లు క్రీడాకారుల ప్రతిభను పెంచుతాయి


క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు కప్‌లు అందజేస్తున్న బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్

నార్సింగి, జనవరి 1 ప్రభాతవార్త : పోటీలు క్రీడాకారుల ప్రతిభను పెంచేందుకు ఉపకరిస్తాయని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. గంధంగూడ ప్రాతానికి చెందిన సురేష్ జ్ఞాపకార్థం బిఎమ్మార్ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో హైదర్షాకోట్ జట్టు విజేతగా నిలిచింది. మొత్తం 8.జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్ ఆద్యాంతం రసవత్తరంగా జరిగింది. హైదర్షాకోట్ జట్టు, బైరాగిగూడ జట్లు ఫైనల్‌లో తలపడ్డాయి. రసవత్తరంగా సాగుతుందనుకున్న ఫైనల్ మ్యాచ్ సప్పగా, వన్‌సైడ్‌గా ముగిసింది. హైదర్షాకోట్ జట్టు బౌలర్ చిన్నా తను వేసిన మొదటి ఓవర్‌లోనే తొలి 5.బాల్స్‌కు 5.వికెట్లు తీసి బైరాగిగూడ బ్యాటింగ్ నడ్డి విరిచాడు. దీంతో 6.ఓవర్లలోనే ఆలౌట్ అయ్యారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన హైదర్షాకోట్ జట్టు కేవలం 3.ఓవర్లలోనే 3.వికెట్లు కోల్పోయి విజయాన్ని అందు కుంది. అనంతరం విన్నర్, రన్నర్ జట్లకు నిర్వాహకులు కప్‌లు అందజేసి అభినందించారు. అనంతరం కార్పొరేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆటల వలన గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించే గుణం అలవాటవుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లకు కుంగిపోకుండా సమానంగా తీసుకునే అలవాటు ఆటల వలన పెరుగుతుందన్నారు. గెలిచిన వారు గర్వపడకూ దదని, ఓడిన వారు చేసిన తప్పిదంను మెరుగు పరుచుకొని మళ్లీ గెలిచేందుకు అంకిత భావంతో సాధన చేయాలని సూచించారు. సురేష్ భౌతికంగా మన మధ్యలో లేకున్నా, అతడి జ్ఞాపకాలు, అతడితో మనం గడిపిన మధురక్షణాలు నిత్యం మనతోనే ఉంటా యన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేం దర్‌రెడ్డి, విన్నర్ జట్టు కెప్టెన్ రవీందర్‌రెడ్డి(కార్పొరేటర్), రన్నర్ జట్టు కెప్టెన్ బోగాల అర్జున్, కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి, బిఎమ్మార్ గ్రౌండ్ యజమాని శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు రాజిరెడ్డి, హైదర్షా కోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదన్ మోహన్, పుర ప్రముఖులు నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, చింతల శ్రీనివాస్, మహేశ్వర్‌రెడ్డి, వివిధ కాలనీలకు చెందిన ప్రతినిధులు పోల వేణుగోపాల్ క్రీడాకారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున సంబరాలు

బేగంబజార్, జనవరి 1 ప్రభాతవార్త: బుధవారం అర్ధరాత్రి పన్నెండు గంటలకు 2022 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2023 సంవత్సరా నికి ప్రజలు పెద్ద ఎత్తున్న సంబరాలు చేసుకుని స్వాగతం పలికారు. దీనికి తోడు బస్తీలలోని యువజన సంఘాల ఆధ్వర్యంలో వేధికల వద్ద సౌండ్ బాక్స్‌లను ఏర్పాటు చేసుకుని కలిసి కట్టుగా కేక్‌లను కట్ చేసి నూతన స ంవత్సర శుభాకాంక్షలు తెలుపు కున్నారు.కాగా అయ్యప్పస్వామి మాలలు ధరించిన స్వాములు తమ సన్నిధానంలో అయ్యప్పస్వామి పడి పూజలు చేసి కొత్త సంవత్స రానికి స్వాగతం పలికారు. పురానాపూల్, బేగంబజార్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, గోషామహల్, కోఠి, అబిడ్స్, సుల్తాన్‌బజార్, బడిచౌడి, అబిడ్స్, నాంపల్లి తదితర ప్రాంతాలలో అర్ధరాత్రి వేళ్లల్లో వాహనా లుపై ప్రయాణిస్తు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ ఉంతో హుషార్‌గా కనిపించారు. మధ్యం అమ్మకాలకు కేక్‌లకు సందడి మారింది.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగరంలోని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందో బస్తును ఏర్పాట్లు చేశారు.అఫ్జల్‌గంజ్, బేగంబజార్, షాహినాయత్‌గంజ్,అబిడ్స్,మంగళ్‌హాట్,సుల్తాన్‌బజార్ తదితర పోలీస్ స్టేషన్ పరుధులో ప్రత్యేక పోలీసులు పికెట్లు ఏర్పాట్లు చేశారు.పలు వాహనాలను తనిఖీ చేసి సోదాలు చేశారు. ట్రిబుల్ రైడింగ్ వెళ్లిన వారిని అదుపులోకి తీసుకుని చాలన్లు వేశారు. తమ నివాసాల ముందు మహిళలు రంగురంగుల ముగ్గులను వేయడంతోపాటు నూతన సంవత్సరం ముగ్గులను వేశారు.

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త: ఆదర్శ కిరణం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ, ఆదర్శ మ్యాట్రిమోని 30 సంవత్సరాల వార్షికోత్సవ కార్యక్రమం ఆదివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వాహక సంస్థ అధినేత వంగాల బాలరాజ్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా భువ నగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ హాజరై ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు, గౌడ హాస్టల్ అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఎం.ఎన్.శ్రీనివాసరావు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ విజయభాస్కర్, త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి, అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, తెలంగాణ గౌడ మహిళా సంఘం అధ్యక్షురాలు గడ్డమీది అనూరాధ, తెలుగు సాహిత్యకళాపీఠం అధినేత చిక్కారామదాసు, గౌడసంఘాల జేఏసీ సలహాదారు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, నూతన గౌడ సంఘం అధ్యక్షుడు ఉడుతల బాలకృష్ణగౌడ్, మ్యారేజ్‌బ్యూరోల జేఏసీ ప్రధాన కార్యదర్శి బూర్రా శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బతుకమ్మ రాజశేఖర్ బృందం, బైరి రామయ్య, మాస్టార్‌జీ పాటల పూదోట కార్యక్రమాలు అందరిని అలరించాయి.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి


టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గన్‌ఫౌండ్రి, జనవరి 1 ప్రభాతవార్త: హైదరాబాద్ జిల్లా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హైదరాబాద్ జిల్లా నాన్‌గజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ అన్నారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం టిఎన్‌జిఓ విద్యాశాఖ సంఘం అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్ తన ప్రతినిధి బృందంతో మర్యా ద పూర్వకంగా కలిశారు. ఎస్. ఎం.ముజీబ్‌హుస్సేనీ శాలువ కప్పి సన్మానిం చారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.విక్రమ్‌కుమార్, ఓమర్‌ఖాన్,కె.శ్రీనివాస్,జహాంగీర్,వాహెద్,సదానందం, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

### క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

గన్‌ఫౌండ్రి,జనవరి 1 ప్రభాతవార్త: నాంపల్లి నియోజకవర్గం బిఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఆవిష్కరించారు. బిఆర్‌ఎస్ నాయకులు ప్రదీప్‌కుమార్ అగర్వాల్, దయానంద్, ఎస్.ఎస్ నహీంహుల్లా హుస్సేనీ, ఎం.నరేందర్‌కుమార్, నరేందర్ సాయిబిల్లం పాల్గొన్నారు.


మంత్రి కల్వకుంట్ల తారకరామారావును తెలంగాణ ఉద్యమ నేత,గోషామహాల్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఆర్వీమహేందర్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.